# UNIT I

## Lesson 5

## మీరు, మేం, మనం — YOU, WE AND WE

**मीरु, में, मनं**

*mīru, mēM, manaM*

| | | | |
|---|---|---|---|
| రాజు | : | లీలా! వాళ్లు ఎంతమంది? | Leela! How many are they? |
| राजु | : | लीला! वाळ्ळु ऐंतमंदि? | |
| *rāju* | *:* | *līlā! vāḷlu eMtamaMdi?* | |
| లీల | : | వాళ్లు ఆరుగురు. | They are six. |
| लील | : | वाळ्ळु आरुगुरु। | |
| *līla* | *:* | *vāḷlu āruguru.* | |
| రాజు | : | నేను ఒకణ్ణి. ఈయన ఒకరు<br>మేం ఎంతమందిమి? | I am one. He is one.<br>How many are we? |

| | | | |
|---|---|---|---|
| राजु | : | नेनु ओकण्णि। ईयन ओकरु<br>में ऐंतमंदिमि? | |
| *rāju* | : | *nēnu okaṇṇi. īyana okaru.*<br>*mēM eMtamaMdimi?* | |
| లీల | : | మీరు ఇద్దరు. | You are two. |
| लील | : | मीरु इद्दरु। | |
| *līla* | : | *mīru iddaru.* | |
| రాజు | : | మేం ఇద్దరం. నువ్వు ఒకతెవి.<br>మనం ఎంత మందిమి? | We are two. You are one.<br>How many are we? |
| राजु | : | में इद्दरं। नुव्वु ओकतेवि।<br>मनं ऐंतमंदिमि? | |
| *rāju* | : | *mēM iddaraM. nuvvu okatevi.*<br>*manaM eMta maMdimi?* | |
| లీల | : | మనం ముగ్గురం. | We are three. |
| लील | : | मनं मुग्गुरं। | |
| *līla* | : | *manaM mugguraM* | |
| రాజు | : | ఇతను ఒకడు. ఈమె ఒకతె.<br>వీళ్లు ఎంత మంది? | He is one, she is one.<br>How many are they? |
| राजु | : | इतनु ओकडु। ईमे ओकते।<br>वीळ्ळु ऐंतमंदि? | |
| *rāju* | : | *itanu okaḍu. īme okate.*<br>*vīḷlu eMtamaMdi?* | |
| లీల | : | వాళ్లు ఇద్దరు | They are two. |
| लील | : | वाळ्ळु इद्दरु। | |
| *līla* | : | *vāḷlu iddaru.* | |

| | | | |
|---|---|---|---|
| రాజు | : | వాళ్లు ఇద్దరు; ఆయన ఒకరు.<br>ఆమె ఒకరు.<br>వాళ్లు మొత్తం ఎంతమంది? | They are two. He is one.<br>She is one. How many are<br>they in total? |
| राजु | : | वाळ्ळु इद्दरु। आयन ओकरु।<br>आमे ओकरु।<br>वाळ्ळु मोत्तं ऐंतमंदि। | |
| *rāju* | : | *vāḷlu iddaru; āyana<br>okaru; āme okaru; vāḷlu<br>mottaM eMtamaMdi?* | |
| లీల | : | వాళ్లు నలుగురు. నువ్వు ఒకడివి<br>మీరు ఎంతమంది? | They are four. You are one<br>How many are you? |
| लील | : | वाळ्ळु नलुगुरु। नुवु ओकडिवि।<br>मीरु ऐंतमंदि? | |
| *līla* | : | *vāḷlu naluguru. nuvvu<br>okaḍivi. mīru eMtamaMdi?* | |
| రాజు | : | మేం ఐదుగురం. | We are five. |
| राजु | : | में ऐदुगुरं। | |
| *rāju* | : | *mēM aiduguraM.* | |
| లీల | : | మీరు ఐదుగురు. వీళ్లు ఇద్దరు.<br>మీరు మొత్తం ఎంతమంది? | You are five. These are two.<br>How many are you in total? |
| लील | : | मीरु ऐदुगुरु। वीळ्ळु इद्दरु।<br>मीरु मोत्तं ऐंतमंदि? | |
| *līla* | : | *mīru aiduguru. vīḷlu<br>iddaru. mīru mottaM<br>eMtamaMdi?* | |

| | | | |
|---|---|---|---|
| రాజు | : | మేం ఏడుగురం. | we are seven. |
| राजु | : | में एड्डुगुरं। | |
| *rāju* | *:* | *mēM ēḍuguraM.* | |
| లీల | : | మీరు ఏడుగురు. నేను ఒకతెని.<br>మనం మొత్తం ఎనిమిదిమందిమి. | You are seven. I am one.<br>We are eight in total. |
| लील | : | मीरु एड्डुगुरु। नेनु ओकतेनि।<br>मनं मोत्तं ऐनिमिदिमंदिमि। | |
| *līla* | *:* | *mīru ēḍuguru. nēnu*<br>*okateni. manaM mottaM*<br>*enimidimaMdimi.* | |
| రాజు | : | మనం ఎనిమిదిమందిమి. ఈమె<br>ఒకరు. మనం మొత్తం<br>తొమ్మిదిమందిమి. | We are eight. She is one.<br>We are nine in total. |
| राजु | : | मनं ऐनिमिदिमंदिमि। ईमि ओकरु।<br>मनं मोत्तं तोम्मिदिमंदिमि। | |
| *rāju* | *:* | *manaM enimidimaMdimi.*<br>*īme okaru. manaM mottaM*<br>*tommidimaMdimi.* | |
| గోవిందు | : | మీరు తొమ్మిదిమంది. నేను ఒకణ్ణి.<br>మనం పదిమందిమి. | You are nine. I am one.<br>We are ten. |
| गोविंदु | : | मीरु तोम्मिदिमंदि। नेनु ओकण्णि।<br>मनं पदिमंदिमि। | |
| *gōviMdu* | *:* | *mīru tommidimaMdi.*<br>*nēnu okaṇṇi. manaM*<br>*padimaMdimi.* | |

| | | | |
|---|---|---|---|
| పార్వతి | : | మీరు పదిమంది. వాళ్లు పదకొండుమంది. వీళ్లు పన్నెండుమంది. మేం పదిహేనుమందిమి. | You are ten. Those are eleven These are twelve. We are fifteen. |
| पार्वति | : | मीरु पदिमंदि। वाळ्ळु पदकोंडुमंदि। वीळ्ळु पन्नेंडुमंदि। में पदिहेनुमंदिमि। | |
| *pārvathi :* | | *mīru padimaMdi. vāḷlu padakoMḍumaMdi. vīḷlu panneMḍumaMdi. mēM padihēnumaMdimi.* | |

*** ***

| | | | |
|---|---|---|---|
| మాష్టరు | : | గీతా! నువ్వు ఎవరివి? | Geetha! Who are you? |
| माष्टरु | : | गीता! नुव्वु ऎवरिवि? | |
| *māṣṭaru :* | | *gītā! nuvvu evarivi?* | |
| గీత | : | నేను విద్యార్థినిని. | I am a student (female). |
| गीत | : | नेनु विद्यार्थिनिनि। | |
| *gīta* | *:* | *nēnu vidyārthinini.* | |
| మాష్టరు | : | రాముా! నువ్వు ఎవరివి? | Ramu! Who are you? |
| माष्टरु | : | रामू! नुव्वु ऎवरिवि? | |
| *māṣṭaru :* | | *rāmū! nuvvu evarivi?* | |
| రాము | : | నేను విద్యార్థిని. | I am a student (male). |
| रामु | : | नेनु विद्यार्थिनि। | |
| *rāmu* | *:* | *nēnu vidyārthini.* | |
| మాష్టరు | : | అతను ఒక విద్యార్థి. ఆమె ఒక విద్యార్థిని. వాళ్లు ఎంతమంది విద్యార్థులు? | He is a student. She is a student How many students are they? |

माष्टरु : अतनु ओक विद्यार्थि। आमे ओक विद्यार्थिनि। वाळ्ळु ऎंतमंदि विद्यार्थुलु?
*māṣṭaru : atanū oka vidyārthi. āme oka vidyārthini. vāḷḷu eMtamaMdi vidyārthulu?*

| | | |
|---|---|---|
| సీత | : వాళ్ళు ఇద్దరు విద్యార్థులు. | They are two students. |
| सीत | : वाळ्ळु इद्दरु विद्यार्थुलु। | |
| *sīta* | *: vāḷḷu iddaru vidyārthulu.* | |

| | | |
|---|---|---|
| మాష్టరు | : రామూ! నువ్వు విద్యార్థివి. గీతా! నువ్వు విద్యార్థినివి. మీరు ఎవరు? | Ramu! You are a student (male). Geetha! you are a student (female). Who are you (pl.)? |
| माष्टरु | : रामू! नुव्वु विद्यार्थिवि। गीता! नुव्वु विद्यार्थिनिवि। मीरु ऎवरु? | |
| *māṣṭaru* | *: rāmū! nuvvu vidyārthivi. gītā! nuvvu vidyārthinivi. mīru evaru?* | |

| | | |
|---|---|---|
| గీత, రాము: | మేం విద్యార్థులం. | We are students. |
| गीत, रामु : | में विद्यार्थुलं। | |
| *gīta, rāmu :* | *mēM vidyārthulaM.* | |

| | | |
|---|---|---|
| మాష్టరు | : సీతా! గీతా! మీరు ఎవరు? | Seetha! Geetha! Who are you? |
| माष्टरु | : सीता! गीता! मीरु ऎवरु? | |
| *māṣṭaru* | *: sītā! gītā! mīru evaru?* | |

| | | |
|---|---|---|
| సీత, గీత: | మేం విద్యార్థినులం. | We are students (female) |
| सीत, गीत: | में विद्यार्थिनुलं। | |
| *sīta, gīta:* | *mēM vidyārthinulaM.* | |

| | |
|---|---|
| మాష్టరు : రవీ! రామూ! మీరు ఎవరు?<br>माष्टरु : रवी! रामू! मीरु ऐवरु?<br>*māṣṭaru : ravī! Rāmū! mīru evaru?* | Ravi! Ramu! Who are you? |
| రవి, రాము: మేం విద్యార్థులం<br>रवि, रामु : में विद्यार्थुलं।<br>*ravi, rāmu: mēM vidyārthulaM* | We are students (male). |
| మాష్టరు : రవీ! సీతా గీతా ఎవరు?<br>माष्टरु : रवी! सीता गीता ऐवरु?<br>*māṣṭaru : ravī! sītā gītā evaru?* | Ravi! Who are Seetha and Geetha? |
| రవి : వాళ్ళు విద్యార్థినులు.<br>रवि : वाळ्ळु वद्यािर्थिनुलु।<br>*ravi : vāḷlu vidyārthinulu* | They are students (female) |
| మాష్టరు : సీతా! రవీ రామూ ఎవరు?<br>माष्टरु : सीता! रवी रामू ऐवरु?<br>*māṣṭaru : sītā! ravī rāmū evaru?* | Seetha! Who are Ravi and Ramu? |
| సీత : వాళ్ళు విద్యార్థులు.<br>सीत : वाळ्ळु विद्यार्थुलु।<br>*sīta : vāḷlu vidyārthulu.* | They are students (male). |
| మాష్టరు : రవీ! రామూ! మీ మాష్టరుగారు ఎవరు?<br>माष्टरु : रवी! रामू! मी माष्टरुगारु ऐवरु?<br>*māṣṭaru : ravī! rāmū! mī māṣṭarugāru evaru.* | Ravi! Ramu! Who is your teacher? |

| | | |
|---|---|---|
| రవి, రాము: మీరు మా మాష్టరుగారు.<br>रवि, रामु : मीरु मा माष्टरुगारु।<br>*ravi, rāmu: mīru mā māṣṭarugāru.* | | You are our teacher. |
| మాష్టరు<br>माष्टरु<br>*māṣṭaru* | : సీతా! మీరు ఎవరి విద్యార్థులు?<br>: सीता! मीरु ऎवरि विद्यार्थुलु?<br>: *sītā! mīru evari vidyārthulu?* | Seetha! Whose students are you? |
| సీత<br>सीत<br>*sīta* | : మేం మీ విద్యార్థులం.<br>: में मी विद्यार्थुलं।<br>: *mēM mī vidyārthuluM.* | We are your students. |
| మాష్టరు<br>माष्टरु<br>*māṣṭaru* | : నేను ఎవరిని?<br>: नेनु ऎवरिनि?<br>: *nēnu evarini?* | Who am I? |
| సీత<br>सीत<br>*sīta* | : మీరు మా మాష్టరుగారు.<br>: मीरु मा माष्टरुगारु।<br>: *mīru mā māṣṭarugāru.* | You are our teacher. |
| మాష్టరు<br>माष्टरु<br>*māṣṭaru* | : ఈయన ఎవరి మాష్టరు?<br>: ईयन ऎवरि माष्टरु?<br>: *īyana evari māṣṭaru?* | Whose teacher is he? |
| సీత<br>सीत<br>*sīta* | : ఆయన కూడా మా మాష్టరుగారే.<br>: आयन कूडा मा माष्टरुगारे।<br>: *āyana kūḍā mā māṣṭarugārē.* | He is also our teacher. |
| మాష్టరు<br>माष्टरु<br>*māṣṭaru* | : మేం ఎవరిమి?<br>: में ऎवरिमि?<br>: *mēM evarimi?* | Who are we? |

| | | | |
|---|---|---|---|
| సీత | : | మీరు మా మాష్టర్లు. | You are our teachers. |
| सीत | : | मीरु मा माष्टर्लु। | |
| *sīta* | : | *mīru mā māṣṭarlu.* | |
| మాష్టరు | : | ఇది ఎవరి క్లాసు? | Whose class-room is this? |
| माष्टरु | : | इदि ऎवरि क्लासु? | |
| *māṣṭaru* | : | *idi evari klāsu?* | |
| సీత | : | ఇది వాళ్ల క్లాసు. | This is their class-room. |
| सीत | : | इदि वाळ्ळ क्लासु। | |
| *sīta* | : | *idi vāḷla klāsu.* | |
| మాష్టరు | : | వీళ్లు ఎవరు? | Who are they (prox.) |
| माष्टरु | : | वीळ्ळु ऎवरु? | |
| *māṣṭaru* | : | *vīḷlu evaru?* | |
| సీత | : | వీళ్లు మా స్నేహితులు? | They (prox.) are our friends. |
| सीत | : | वीळ्ळु मा स्नेहितुलु? | |
| *sīta* | : | *vīḷlu mā snēhitulu.* | |
| మాష్టరు | : | అది ఎవరి క్లాసు? | Whose class is that? |
| माष्टरु | : | अदि ऎवरि क्लासु? | |
| *māṣṭaru* | : | *adi evari klāsu* | |
| సీత | : | అది వీళ్ల క్లాసు. | That is their (prox.) class room. |
| सीत | : | अदि वीळ्ळ क्लासु। | |
| *sīta* | : | *adi vīḷla klāsu.* | |
| మాష్టరు | : | ఇది ఎవరి స్కూలు? | Whose school is this? |
| माष्टरु | : | इदि ऎवरि स्कूलु? | |
| *māṣṭaru* | : | *idi evari skūlu?* | |

| | | | |
|---|---|---|---|
| సీత | : | ఇది మన స్కూలు. | This is our school. |
| सीत | : | इदि मन स्कूलु। | |
| *sīta* | : | *idi mana skūlu.* | |
| | | *** | *** |
| రవి | : | నేను ఆంధ్రుణ్ణి. రాము ఆంధ్రుడు. మేం ఎవరిమి? | I am an Andhra. Ramu is an Andhra. Who are we? |
| रवि | : | नेनु आंध्रुण्णि। रामु आंध्रुडु। में ऐवरिमि? | |
| *ravi* | : | *nēnu āMdhruṇṇi. rāmu āMdhruḍu. mēM evarimi?* | |
| గోపి | : | మీరు ఆంధ్రులు. | You are Andhras. |
| गोपि | : | मीरु आंध्रुलु। | |
| *gōpi* | : | *mīru āMdhrulu.* | |
| రవి | : | అవును. నేనూ రామూ ఆంధ్రులం. తెలుగు మా మాతృభాష. గోపీ! నీ మాతృభాష ఏది? | Yes, I and Ramu are Andhras. Telugu is our mother-tongue. Gopi! What is your mother-tongue. |
| रवि | : | अवुनु। नेनू रामू आंध्रुलं। तेलुगु मा मातृभाष। गोपी! नी मातृभाष एदि? | |
| *ravi* | : | *avunu. nēnū rāmū āMdhrulaM. telugu mā mātRbhāṣa. gōpī! nī mātRbhāṣa ēdi?* | |
| గోపి | : | నా మాతృభాష కన్నడం. | My mother-tongue is Kannada. |
| गोपि | : | ना मातृभाष कन्नडं। | |
| *gōpi* | : | *nā mātRbhāṣa kannaḍaM.* | |

| | | | |
|---|---|---|---|
| రవి | : | నేను భారతీయుణ్ణి. నువ్వు భారతీయుడివి. మీరు భారతీయులు మనం భారతీయులం. | Yes, I am an Indian. You are an Indian. You are Indians. We are Indians. |
| रवि | : | नेनु भारतीयुण्णि। नुव्वु भारतीयुडिवि। मीरु भारतीयुलु। मनं भारतीयुलं। | |
| *ravi* | : | *nēnu bhāratīyuṇṇi. nuvvu bhāratīyuḍivi. mīru bhāratīyulu. manaM bhāratīyulaM.* | |
| గోపి | : | కన్నడం, తెలుగు, తమిళం, మలయాళం, ఒరియా, హిందీ మన భాషలే. | Kannada, Telugu, Tamil, Malayalam, Oriya, Hindi are all our languages. |
| गोपि | : | कन्नड, तेलुगु, तमिळं, मलयाळं, ओरिया, हिंदी मन भाषले। | |
| *gōpi* | : | *kannaḍaM, telugu, tamiḷaM, malayāḷaM, oriyā, hiMdī mana bhāṣalē.* | |
| రవి | : | భారతదేశం మన దేశం. | India is our country. |
| रवि | : | भारतदेशं मन देशं। | |
| *ravi* | : | *bhāratadēśaM mana dēśaM.* | |

## DRILLS

### a. Expansion drill

| | | | |
|---|---|---|---|
| **Model (i)** | ఇది క్లాసు. (మన) | इदि क्लासु। (मन) | *idi klāsu. (mana)* |
| | ఇది మన క్లాసు. | इदि मन क्लासु। | *idi mana klāsu.* |
| 1. | ఇది ఇల్లు. (మీ) | इदि इल्लु। (मी) | *idi illu. (mī)* |
| 2. | ఇవి గడియారాలు. (మా) | इवि गडियारालु। (मा) | *ivi gaḍiyārālu. (mā)* |
| 3. | అవి పుస్తకాలు. (వాళ్ళు) | अवि पुस्तकालु। (वाळ्ळु) | *avi pustakālu. (vāḷḷu)* |

**Model (ii)** వాళ్ళు డాక్టర్లు. (ఇద్దరు) వాళ్ళు ఇద్దరు డాక్టర్లు.
वाळ्ळु डाक्टर्लु। (इद्दरु) वाळ्ळु इद्दरु डाक्टर्लु।
*vāḷḷu dākṭarlu. (iddaru)* *vāḷḷu iddaru ḍākṭarlu.*

1. వీళ్ళు విద్యార్థులు. (ముగ్గురు)
   वीळ्ळु विद्यार्थुलु। (मुग्गुरु)
   *vīḷḷu vidyārthulu. (mugguru)*

2. మనం టీచర్లం. (నలుగురం)
   मनं टीचर्लं। (नलुगुरं)
   *manaM ṭīcarlaM. (naluguraM)*

3. మీరు విద్యార్థులు. (పదిమంది)
   मीरु विद्यार्थुलु। (पदिमंदि)
   *mīru vidyārthulu. (padimaMdi)*

## b. Response drill

**Model (i)** ఇవి ఎవరి పుస్తకాలు? (మేం) ఇవి మా పుస్తకాలు.
इवि ऎवरि पुस्तकालु? (में) इवि मा पुस्तकालु।
*ivi evari pustakālu? (mēM)* *ivi mā pustakālu.*

1. అవి ఎవరి కలాలు? (వాళ్ళు)
   अवि ऎवरि कलालु? (वाळ्ळु)
   *avi evari kalālu? (vāḷlu)*

2. ఇది ఎవరి దేశం? (మనం)
   इदि ऎवरि देशं? (मनं)
   *idi evari dēśaM (manaM)*

3. ఇవి ఎవరి గదులు? (మీరు)
   इवि ऎवरि गदुलु? (मीरु)
   *ivi evari gadulu? (mīru)*

**Model (ii)** మీరు ఎవరు? (విద్యార్థులు) మేం విద్యార్థులం.
मीरु ऎवरु? (विद्यार्थुलु) में विद्यार्थुलं।
*mīru evaru? (vidyārthulu)* *mēM vidyārthulaM*

1. మీరు ఎవరు? (డాక్టర్లు)
   मीरु ऎवरु? (डाक्टर्लु)
   *mīru evaru? (ḍākṭarlu)*

2. మీరు ఎవరు? (భారతీయులు)
   मीरु ऎवरु? (भारतीयुलु)
   *mīru evaru? (bhāratīyulu)*

3. మీరు ఎవరు? (టీచర్లు)
   मीरु ऎवरु? (टीचर्लु)
   *mīru evaru? (ṭīcarlu)*

**Model (iii)** మీరు ఎంతమంది? (రెండు) — మేం ఇద్దరం.
मीरु ऐंतमंदि? (रेंडु) — में इद्दरं।
*mīru eMtamaMdi? (reMḍu)* — *mēM iddaraM*

1. మీరు ఎంతమంది? (మూడు)
   मीरु ऐंतमंदि? (मूडु)
   *mīru eMtamaMdi? (mūḍu)*
3. మీరు ఎంతమంది? (నాలుగు)
   मीरु ऐंतमंदि? (नालुगु)
   *mīru eMtamaMdi? (nālugu)*
2. మీరు ఎంతమంది? (ఐదు)
   मीरु ऐंतमंदि? (ऐदु)
   *miru eMtamaMdi? (aidu)*

**Model (iv)** మనం ఎంతమందిమి? (ఆరు) — మనం ఆరుగురం.
मनं ऐंतमंदिमि? (आरु) — मनं आरुगुरं।
*manaM eMtamaMdimi? (āru)* — *manaM āruguraM.*

1. మనం ఎంతమందిమి? (ఏడు)
   मनं ऐंतमंदिमि? (एडु)
   *manaM eMtamaMdimi? (ēḍu)*
3. మనం ఎంతమందిమి? (రెండు)
   मनं ऐंतमंदिमि? (रेंडु)
   *manaM eMtamaMdimi?(reMḍU)*
2. మనం ఎంతమందిమి? (ఐదు)
   मनं ऐंतमंदिमि? (ऐदु)
   *manaM eMtamaMdimi? (aidu)*

**Model (v)** వాళ్లు ఎంతమంది? (ఎనిమిది) — వాళ్లు ఎనిమిది మంది.
वाळ्ळु ऐंतमंदि? (एनिमिदि) — वाळ्ळु एनिमिदि मंदि।
*vāḷlu eMtamaMdi? (enimidi)* — *vāḷlu enimidimaMdi.*

1. వీళ్లు ఎంతమంది? (తొమ్మిది)
   वीळ्ळु ऐंतमंदि? (तोम्मिदि)
   *vīḷlu eMtamaMdi? (tommidi)*
3. వీళ్లు ఎంతమంది? (పది)
   वीळ्ळु ऐंतमंदि? (पदि)
   *vīḷlu eMtamaMdi? (padi)*
2. వాళ్లు ఎంతమంది? (పదకొండు)
   वाळ्ळु ऐंतमंदि? (पदकोंडु)
   *vāḷlu eMtamaMdi? (padakoMḍu)*

**Model (vi)** నువ్వు ఎవరివి? (ఆంధ్రుడు) — నేను ఆంధ్రుణ్ణి.
नुव्वु ऐवरिवि? (आंध्रुडु) — नेनु आंध्रुण्णि।
*nuvvu evarivi? (āMdhrudu)* — *nēnu āMdruṇṇi.*

1. నువ్వు ఎవరివి? (స్నేహితుడు)
   नुव्वु ऐवरिवि? (स्नेहितुडु)
   *nuvvu evarivi? (snēhituḍu)*
2. నువ్వు ఎవరివి ? (రాముడు)
   नुव्वु ऐवरिवि? (रामुडु)
   *nuvvu evarivi? (rāmuḍu)*
3. నువ్వు ఎవరివి? (భారతీయుడు)
   नुव्वु ऐवरिवि? (भारतीयुडु)
   *nuvvu evarivi? (bhāratīyuḍu)*

**Model (vii)** వాళ్లు ఎంతమంది విద్యార్థులు? (ఇద్దరు)
वाळ्ळु ऐंतमंदि विद्यार्थुलु? (इद्दरु)
*vāḷlu eMtamaMdi vidyārthulu? (iddaru)*

1. వాళ్లు ఎంతమంది డాక్టర్లు? (ముగ్గురు)
   वाळ्ळु ऐंतमंदि डाक्टर्लु? (मुग्गुरु)
   *vīḷlu eMtamaMdi ḍākṭarlu? (mugguru)*
2. వాళ్లు ఎంతమంది స్నేహితులు? (నలుగురు)
   वाळ्ळु ऐंतमंदि स्नेहितुलु? (नलुगुरु)
   *vāḷlu eMtamaMdi snēhitulu? (naluguru)*
3. వాళ్లు ఎంతమంది టీచర్లు? (ఐదుగురు)
   वाळ्ळु ऐंतमंदि टीचर्लु? (ऐदुगुरु)
   *vāḷlu eMtamaMdi ṭīcarlu? (aiduguru)*

## c. Transformation drill

| | | | |
|---|---|---|---|
| **Model (i)** | అది గది. | अदि गदि। | *adi gadi.* |
| | అవి గదులు. | अवि गदुलु। | *avi gadulu.* |
| 1. | అతను విద్యార్థి. | अतनु विद्यार्थि। | *atanu vidyārthi.* |
| 2. | ఆమె విద్యార్థిని. | आमे विद्यार्थिनि। | *āme vidyārthini.* |
| 3. | ఇది పిల్లి. | इदि पिल्लि। | *idi pilli.* |

| | | | |
|---|---|---|---|
| **Model (ii)** | నువ్వు ఆంధ్రుడివి. | नुव्वु आंध्रुडिवि। | *nuvvu āMdhruḍivi.* |
| | మీరు ఆంధ్రులు. | मीरु आंध्रुलु। | *mīru āMdhrulu.* |
| 1. | నువ్వు భారతీయుడివి. | नुव्वु भारतीयुडिवि। | *nuvvu bhāratīyuḍivi.* |
| 2. | నువ్వు నా స్నేహితుడివి. | नुव्वु ना स्नेहितुडिवि। | *nuvvu nā snēhituḍivi.* |
| 3. | నువ్వు రామయ్య మనవడివి. | नुव्वु रामय्य मनवडिवि। | *nuvvu rāmayya manavaḍivi.* |

**Model (iii)** ఇది నీ గది. इदि नी गदि। *idi nī gadi.*
ఇది మీ గది. इदि मी गदि। *idi mī gadi.*

1. ఇది అతని పుస్తకం. इदि अतनि पुस्तकं। *idi atani pustakam.*
2. అది ఇతని గడియారం. अदि इतनि गडियारं। *adi itani gaḍiyāraM.*
3. అది నా పెట్టె. अदि ना पेट्टे। *adi nā peṭṭe.*

**Model (iv)** ఆయన విద్యార్థి. आयन विद्यार्थि। *āyana vidyārthi.*
వాళ్ళు విద్యార్థులు. वाळ्ळु विद्यार्थुलु। *vāḷlu vidyārthulu.*

1. ఆమె టీచరు. आमे टीचरु। *āme ṭīcaru.*
2. అతను డాక్టరు. अतनु डाक्टरु। *atanu ḍākṭaru.*
3. ఈయన మాష్టరు. ईयन माष्टरु। *īyana māṣṭaru.*

## EXERCISES

**a.** Fill in the blanks with suitable numeral pronouns.

1. అతను ఒకడు. నువ్వు ఒకడివి. మీరు ____________
   अतनु ओकडु। नुव्वु ओकडिवि। मीरु ____________
   *atanu okaḍu. nuvvu okaḍivi. mīru* ____________
2. మీరు ముగ్గురు. మేం నలుగురం. మనం ____________
   मीरु मुग्गुरु। में नलुगुरं। मनं ____________
   *mīru mugguru. mēM naluguraM. manaM* ____________
3. నువ్వు ఒకడివి. మేం ఐదుగురం. మనం ____________
   नुव्वु ओकडिवि। में ऐदुगुरं। मनं ____________
   *nuvvu okaḍivi. mēM aiduguraM. manaM* ____________
4. వాళ్లు నలుగురు. మనం నలుగురం. మనం మొత్తం ____________
   वाळ्ळु नलुगुरु। मनं नलुगुरं। मनं मोत्तं ____________
   *vāḷlu naluguru. manaM naluguraM. manaM mottaM* __________

**b.** Fill up the blanks with మేం में *mēM* or మనం मनं *manaM.*

1. నువ్వు విద్యార్థివి. నేను విద్యార్థిని. ____________ విద్యార్థులం.
   नुव्वु विद्यार्थिवि. नेनु विद्यार्थिनि। ____________ विद्यार्थुलं।
   *nuvvu vidyārthivi. nēnu vidyārthini.* ____________ *vidyārthulaM.*

2. నేను మాష్టర్ని. నువ్వు మాష్టరువి. ఆయన మాష్టరు. _________ మాష్టర్లం.
   नेनु माष्टर्नि। नुव्वु माष्टरुवि। आयन माष्टरु। ____________ माष्टर्लं।
   *nēnu māṣṭarni. nuvvu māṣṭaruvi. āyana māṣṭaru. ____ māṣṭarlaM.*
3. ఆయన డాక్టరు. నేను డాక్టర్ని. _____________ డాక్టర్లం.
   आयन डाक्टरु। नेनु डाक्टर्नि। _____________ डाक्टर्लं।
   *āyana ḍākṭaru. nēnu ḍākṭarni._____________ ḍākṭarlaM.*
4. మీరు విద్యార్థులు. నేను విద్యార్థిని. _____________ విద్యార్థులం.
   मीरु विद्यार्थुलु। नेनु विद्यार्थिनि। _____________ विद्यार्थुलं।
   *mīru vidyārthulu. nēnu vidyārthini. _____________ vidyārthulaM.*
5. మీరు ఇద్దరు. మేం నలుగురం. _____________ ఆరుగురం.
   मीरु इद्दरु। में नलुगुरं। _____________ आरुगुरं।
   *mīru iddaru. mēM naluguraM. _____________āruguraM.*
6. నేను ఒకణ్ణి. వాళ్లు ఇద్దరు. _____________ ఎంతమందిమి?
   नेनु ओकण्णि। वाळ्ळु इद्दरु। _____________ ऐंतमंदिमि?
   *nēnu okaṇṇi. vāḷlu iddaru. _____________ eMtamaMdimi?*

**c.** Fill in the blanks with the correct forms of the pronouns given in the parentheses.

అది ________ పుస్తకం. (నేను) అది నా పుస్తకం.
अदि ________ पुस्तकं।(नेनु) अदि ना पुस्तकं।
*adi ________ pustakaM. (nēnu) adi nā pustakaM.*

1. ఇది ________ గడియారం. (మీరు)
   इदि ________ गडियारं। (मीरु)
   *idi ________ gaḍiyāraM. (mīru)*
2. అది ________ స్కూలు. (వాళ్ళు)
   अदि ________ स्कूलु। (वाळ्ळु)
   *adi ________ skūlu. (vāḷḷu)*
3. ఇది ________ క్లాసు. (మేం)
   इदि ________ क्लासु। (में)
   *idi ________ klāsu. (mēM)*
4. ఇది ________ దేశం. (మనం)
   इदि ________ देशं। (मनं)
   *idi ________ dēśaM. (manaM)*

**d.** Fill in the blanks with ఒకడు ओकड्डु *okaḍu* or ఒకతె ओकते *okate* or ఒకటి ओकटि *okaṭi* or ఒకరు ओकरु *okaru.*

1. రవి ________.
   रवि ________।
   *ravi* ________.
2. ఆయన ________.
   आयन ________।
   *āyana* ________.
3. కలం ________.
   कलं ________।
   *kalaM* ________.
4. పాప ________.
   पाप ________।
   *pāpa* ________.

**e.** Fill in the blanks with ఒకడు ओकड्डु *okaḍu* or ఒకరు ओकरु *okaru* with appropriate concord.

1. నువ్వు ________.
   नुव्वु ________।
   *nuvvu* ________.
2. నేను ________.
   नेनु ________।
   *nēnu* ________.
3. ఆయన ________.
   आयन ________।
   *āyana* ________.
4. మీరు ________.
   मीरु ________।
   *mīru* ________.

**f.** Produce at least 16 sentences from the following table make the changes wherever necessary.

| | | | | | |
|---|---|---|---|---|---|
| నేను | नेनु | *nēnu* | ఒకతె | ओकते | *okate* |
| నువ్వు | नुव्वु | *nuvvu* | ఒకడు | ओकड्डु | *okaḍu* |
| మీరు | मीरु | *mīru* | ఒకరు | ओकरु | *okaru* |
| మేం | में | *mēM* | ఇద్దరు | इद्दरु | *iddaru* |
| మనం | मनं | *manaM* | ముగ్గురు | मुग्गुरु | *mugguru* |
| వాళ్ళు | वाळ्ळु | *vāḷḷu* | నలుగురు | नलुगुरु | *naluguru* |
| వీళ్ళు | वीळ्ळु | *vīḷḷu* | ఐదుగురు | ऐदुगुरु | *aiduguru* |

## VOCABULARY

| | | | | | |
|---|---|---|---|---|---|
| వాళ్లు<br>*vāḷlu* | वाळ्ळु | they (hum. rem.) | ఎంతమంది<br>*eMtamaMdi* | ऐंतमंदि | how many (hum.) |
| -గురు<br>*-guru* | -गुरु | a human marker | ఒకడు<br>*okaḍu* | ओकडु | one (masc. non-hon.) |
| మేం<br>*mēM* | में | we (excl.) | ఇద్దరు<br>*iddaru* | इद्दरु | two (hum.) |
| ఒకతె<br>*okate* | ओकते | One (fem. non-hon.) | మనం<br>*manaM* | मनं | We (incl.) |
| ముగ్గురు<br>*mugguru* | मुग्गुरु | three (hum.) | వీళ్లు<br>*vīḷlu* | वीळ्ळु | they (hum. prox.) |
| నలుగురు<br>*naluguru* | नलुगुरु | four (hum.) | దేశం<br>*dēśam* | देशं | country |
| -మంది<br>*-maMdi* | -मंदि | a human marker | మా<br>*mā* | मा | our (excl.) |
| క్లాసు<br>*klāsu* | क्लासु | class-room | వాళ్ల<br>*vāḷla* | वाळ्ळ | their (hum.rem.) |
| వీళ్ల<br>*vīḷla* | वीळ्ळ | their (hum.prox.) | స్కూలు<br>*skūlu* | स्कूलु | school |
| మన<br>*mana* | मन | our (incl.) | ఆంధ్రుడు<br>*āMdhruḍu* | आंध्रुडु | an Andhra (masc.) |
| మాతృభాష<br>*mātRbhāṣa* | मातृभाष | mother-tongue | కన్నడం<br>*kannaḍaM* | कन्नडं | kannada (n.) |
| భారతీయుడు<br>*bhāratīyuḍu* | भारतीयुडु | Indian (masc.) | తమిళం<br>*tamiḷaM* | तमिळं | Tamil (n.) |
| మళయాళం<br>*malayāḷaM* | मलयाळं | Malayalam (n.) | ఒరియా<br>*oriyā* | ओरिया | Oriya |
| భాష<br>*bhāṣa* | भाष | language | భారతదేశం<br>*bhāratadēśaM* | भारतदेशं | India |
| | | | దేశం<br>*dēśaM* | देशं | country |

## GRAMMAR NOTES

**5.1.** In this lesson the following plural pronouns alongwith their oblique bases are introduced.

**5.1.1.** మేం में *mēM* 'we (excl.)' is the first person exclusive plural pronoun. The meaning of this pronoun is 'we excluding the listener(s)'. Hence it is called the exclusive pronoun. The oblique base of this pronoun is మా मा *mā* 'our (excl.)'.

రవీ! మేం ఆంధ్రులం. 'Ravi! We are Andhras.'
रवी! में आंध्रुलं।
*ravī! mēM āMdhrulaM.*

తెలుగు మా మాతృభాష. 'Telugu is our mother-tongue'
तेलुगु मा मातृभाष।
*telugu mā mātRbhāṣa.*

In the above sentences it is understood that Ravi (the listener of these sentences is not an andhra, and Telugu is not his mother-tongue.

**5.1.2.** మనం मनं *manaM* 'We (incl.)' is the first person inclusive pronoun. The meaning of this pronoun is 'We including the listener(s)'. Hence it is called the inclusive pronoun. The oblique base of this pronoun is మన मन *mana* 'our (incl.)'.

రవీ! మనం భారతీయులం. 'Ravi! We are indians.'
रवी! मनं भारतीयुलं।
*ravī! manaM bhāratīyulaM.*

ఇది మన దేశం. 'This is our country.'
इदि मन देशं।
*idi mana dēśaM.*

In the above sentences it is understood that Ravi (the listener of these sentences) is also an Indian, and the country also belongs to him.

**5.1.3.** మీరు मीरु *mīru* 'You hon.sg. & pl.' (2.2.) is used in this lesson as the second person plural pronoun. In lesson 2 its use as the second person honorific singular pronoun was shown. The oblique base of this pronoun, as shown in 2.2. is మీ मी *mī* 'Your (pl.).

**5.1.4.** వాళ్లు वाळ्ळु *vāḷlu* 'they (hum. rem.)/those people' and వీళ్లు वीळ्ळु *vīḷlu* 'they (hum. Prox)/these people' are the third person human plural pronouns common for human masculine and human feminine genders. వాళ్లు वाळ्ळु *vāḷlu* is the third person remote human epicene plural pronoun. వీళ్లు वीळ्ळु *vīḷlu* is the third person proximate human epicene plural pronoun.

| | |
|---|---|
| వాళ్లు విద్యార్థులు. | 'They (rem.) are students.' |
| वाळ्ळु विद्यार्थुलु। | |
| *vāḷlu vidyārthulu.* | |
| వీళ్లు డాక్టర్లు. | 'They (Prox.) are doctors.' |
| वीळ्ळु डाक्टर्लु। | |
| *vīḷlu ḍākṭarlu.* | |

**5.1.4.1.** వాళ్ల वाळ्ळ *vāḷla* 'their (hum.rem.)' and వీళ్ల वीळ्ळ *vīḷla* 'their (hum. prox.)' are the oblique bases of వాళ్లు वाळ्ळु *vāḷlu* and వీళ్లు वीळ्ळु *vīḷlu* respectively.

| | |
|---|---|
| అవి వాళ్ల పుస్తకాలు. | 'They are their (hum.rem.) books.' |
| अवि वाळ्ळ पुस्तकालु। | |
| *avi vāḷla pustakālu.* | |
| అది వీళ్ల స్కూలు. | 'That is their (hum.prox.) school.' |
| अदि वीळ्ळ स्कूलु। | |
| *adi vīḷla skūlu.* | |

**5.2.** ఎంతమంది ऍंतमंदि *eMtamaMdi* 'how many (hum.)' is the interrogative count human pronoun and adjective used in questions to elicit the number of the persons in a group.

| | |
|---|---|
| వాళ్లు ఎంతమంది? | 'How many are they?' |
| वाळ्ळु ऍंतमंदि? | |
| *vāḷlu eMtamaMdi?* | |
| వాళ్లు ఎంతమంది డాక్టర్లు? | 'How many doctors are they?' |
| वाळ्ळु ऍंतमंदि डाक्टर्लु? | |
| *vāḷlu eMtamaMdi ḍākṭarlu?* | |

The corresponding interrogative count neuter pronoun adjective is ఎన్ని ऍन्नि *enni* 'how many (neut.)' (4.4.2.)

అవి ఎన్ని కలాలు? 'how many pens are they?'
अवि ऐन्नि कलालु?
*avi enni kalālu?*
వాళ్లు ఎంతమంది విద్యార్థులు? 'How many students are they?'
वाळ्ळु ऐंतमंदि विद्यार्थुलु?
*vāḷlu eMtamaMdi vidyārthulu?*

**5.3.** In this lesson the human numerals (numerals referring to human nouns) are introduced. (For corresponding neuter numerals are 4.10.)

| | | | |
|---|---|---|---|
| ఒకడు | ओकड्डु | *okaḍu* | 'one person (masc.)' |
| ఒకతె | ओकते | *okate* | 'one person (fem.)' |
| ఒకరు | ओकरु | *okaru* | 'one person (epi.)' |
| ఇద్దరు | इद्दरु | *iddaru* | 'two persons' |
| ముగ్గురు | मुग्गुरु | *mugguru* | 'three persons' |
| నలుగురు | नलुगुरु | *naluguru* | 'four persons' |
| ఐదుగురు | ऐदुगुरु | *aiduguru* | 'five persons' |
| ఆరుగురు | आरुगुरु | *āruguru* | 'six persons' |
| ఏడుగురు | एड्डुगुरु | *ēḍuguru* | 'seven persons' |
| ఎనిమిదిమంది | ऐनिमिदिमंदि | *enimidimaMdi* | 'eight persons' |
| తొమ్మిదిమంది | तोम्मिदिमंदि | *tommidimaMdi* | 'nine persons' |
| పదిమంది | पदिमंदि | *padimaMdi* | 'ten persons' |
| పదకొండుమంది | पदकोंड्डुमंदि | *padakoMḍumaMdi* | 'eleven persons' |
| పన్నెండుమంది | पन्नेंड्डुमंदि | *panneMḍumaMdi* | 'twelve persons' |
| పదిహేనుమంది | पदिहेनुमंदि | *padihēnumaMdi* | 'fifteen persons' |

and so on.

**5.3.1.** Notice that -గురు -गुरु *-guru* is added to numerals from 'three' to 'seven' and -మంది -मंदि *-maMdi* is added to numerals from 'eight' onwards. These are the human markers added to the numerals to change them into human numerals.

**5.3.2.** Human numerals 'one' shows a gender distinction.

ఒకడు ओकड्डु *okaḍu* 'one person' is human masculine numeral.

ఒకతె ओकते *okate* 'one person' is human feminine numeral.

ఒకరు ओकरु *okaru* 'one person' is human epicene numeral.
(common for masculine and feminine genders)

**5.3.2.1.** ఒకడు ओकड्डु *okaḍu* and ఒకతె ओकते *okate* are non-honorific and ఒకరు ओकरु *okaru* is honorific.

| | |
|---|---|
| అతను ఒకడు.<br>अतनु ओकड्डु।<br>*atanu okaḍu.* | 'He is one.' |
| ఆమె ఒకతె.<br>आमे ओकते।<br>*āme okate.* | 'She is one.' |
| ఆయన/ఆమె ఒకరు.<br>आयन/आमे ओकरु।<br>*āyana/āme okaru.* | 'He/She is one.' |

**5.4.** Human numerals introduced in 5.3. are pronouns. They can be used as predicates also. All these pronouns except those referring to 'one' (i.e. ఒకడు ओकड्डु *okaḍu,* ఒకతె ओकते *okate* and ఒకరు ओकरु *okaru*) can be used as adjectives as well. ఒక ओक *oka* is the corresponding numeral adjective referring to human nouns also.

| | |
|---|---|
| ఒక విద్యార్థి.<br>ओक विद्यार्थि।<br>*oka vidyārthi.* | 'one male student' |
| ఒక విద్యార్థిని.<br>ओक विद्यार्थिनि।<br>*oka vidyārthini.* | 'one female student' |
| ఒక డాక్టరు.<br>ओक डाक्टरु।<br>*oka ḍākṭaru.* | 'one doctor (male & female)' |

ఇద్దరు విద్యార్థులు. 'two students'
इद्दरु विद्यार्थुलु।
*iddaru vidyārthulu.*
ముగ్గురు విద్యార్థులు. 'three students' and so on.
मुग्गुरु विद्यार्थुलु।
*mugguru vidyārthulu.*

**5.5.** Recall the concord between subject NP and predicate NP in the verbless sentences (2.6). Concord is marked in the predicate NP only when the subject NP is first person singular or plural, and second person inferior singular pronoun. No concord is marked for the second person honorific singular / plural pronoun. The concord for first person plural pronouns (both exclusive మేం में *mēM* and మనం मनं *manaM* inclusive) is marked in the predicate అం/మి अं/मि *aM/mi* NP మి मि *mi* occurs after ఇ इ *i* ending bases (predicates) and అం अं *aM* occurs after the other bases (predicates).

మేం/మనం ఎంతమంది-మి. 'How many are we?'
में/मनं ऍंतमंदि-मि.
*mēM/manaM eMtamaMdi-mi?*
మేం/మనం పదిమంది-మి. 'We are ten.'
में/मनं पदिमंदि-मि.
*mēM/manaM padimaMdi-mi.*
మేం/మనం ఎవరి-మి. 'Who are we?'
में/मनं ऍवरि-मि?
*mēM/manaM evari-mi?**

(* Concord is added to oblique bases. c.f.3.7. The oblique base of ఎవరు ऍवरु *evaru* is ఎవరి ऍवरि *evari* c.f.2.12.2.)

మేం/మనం డాక్టర్లం. 'We are doctors.'
में/मनं डाक्टर्लं।
*mēM/manaM ḍākṭarl-aM.**

(* *ḍākṭarl-aM* for *sandhi* c.f.2.12.2.)

మీరు విద్యార్థులు. 'You are students.'
मीरु विद्यार्थुलु।
*mīru vidyārthulu (no concord).*

**5.5.1.** Concord chart.

| ***Subject*** | ***Noun phrase*** | ***predicate noun*** | ***phrase+concord*** |
|---|---|---|---|
| నేను<br>नेनु | *nēnu* | విద్యార్థి + ని<br>विद्यार्थि + नि | *vidyārthi + ni* |
| మేం<br>में | *mēM* | విద్యార్థులు + అం<br>विद्यार्थुलु + अं | *vidyārthulu + aM* |
| | | పదిమంది + మి<br>पदिमंदि + मि | *padimaMdi + mi* |
| మనం<br>मनं | *manaM* | విద్యార్థులు + అం<br>विद्यार्थुलु + अं | *vidyārthulu + aM* |
| | | పదిమంది + మి<br>पदिमंदि + मि | *padimaMdi + mi* |
| నువ్వు<br>नुव्वु | *nuvvu* | విద్యార్థి + వి<br>विद्यार्थि + वि | *vidyārthi + vi* |

**5.6.** Co-ordinative constructions like రవీరామూ रवीरामू *ravī rāmū* 'Ravi and Ramu' are introduced in this lesson. Telugu does not, normally, use a conjunction like 'and' in such co-ordinative constructions. Instead, the final syllables of the constituents participating in the coordinative construction are pronounced with extended length. Thus the final short vowels of the constituents become long in writing. In other words, extended length of the final syllables of the constituents of a co-ordinative construction functions as the conjunction 'and'.

| | | | | |
|---|---|---|---|---|
| రవి – రాము<br>रवि – रामु | *ravi - rāmu* | రవీరామూ<br>रवीरामू | *ravī rāmū* | 'Ravi and Ramu' |
| నేను – రవి<br>नेनु – रवि | *nēnu - ravi* | నేనూ రవీ<br>नेनू रवी | *nēnū ravī* | 'I and Ravi' |

**5.7.** The plural suffix –లు –लु –*lu* triggers the following changes in the noun base.

**5.7.1.** The ఇ इ *i* ending noun bases change their final ఇ इ *i* to ఉ उ *u* before the plural suffix –లు –लु –*lu*.

గది + లు → గదులు 'rooms'
गदि + लु → गदुलु
*gadi + lu* → *gadulu*
పిల్లి + లు → పిల్లులు 'cats'
पिल्लि + लु → पिल्लुलु
*pilli + lu* → *pillulu*

**5.7.2.** The masculine nouns ending in డు डु *ḍu* which are borrowed from Sanskrit drop their final డు डु *ḍu* before the plural suffix –లు –लु –*lu*.

స్నేహితుడు + లు → స్నేహితులు 'friends'
स्नेहितुडु + लु → स्नेहितुलु
*snēhituḍu + lu* → *snēhitulu*

**5.8.** Notice the following *sandhi* processes:

**5.8.1.** The final short vowel of a word or a base is dropped when it is preceded by a single (nongeminated) consonant ర్ र् *r* and followed by a suffix or a post-position beginning with న్ न् *n* or ల్ ल् *l*.

డాక్టరు + ని → డాక్టర్ని
डाक्टरु + नि → डाक्टर्नि
*ḍākṭaru + ni* → *ḍākṭarni (2.12.1.)*
డాక్టరు + లు → డాక్టర్లు 'doctors'
डाक्टरु + लु → डाक्टर्लु
*ḍākṭaru + lu* → *ḍākṭarlu*

**5.8.2.** The final syllable డి डि *ḍi* of a word or base along with the initial న్ न् *n* of a suffix/post-position will together change to ణ్ణ్ ण्ण् *ṇṇ*.

నేను ఒకణ్ణి नेनु ओकण्णि 'I am one'
*nēnu okaṇṇi (okaḍu + ni)*

Here ని नि *ni* is the first person concord marker and it is added to an oblique base (3.7.). The oblique base of ఒకడు ओकडु *okaḍu* is ఒకడి ओकडि *okaḍi* (cf. 3.6.).

**5.9.** In 3.10. we have seen that మీ मी *mī* 'your (pl)' stands for నీ नी *nī* 'your (sg.)' in expressions like మీ తాతగారు मी तातगारु *mī tātagāru* 'your grandfather'. In Telugu the possessive relationship is viewed at in two ways: collective possession and exclusive possession. The relationship with nouns such as ఇల్లు इल्लु *illu* 'house', స్కూలు स्कूलु *skūlu* 'school', అమ్మ अम्म *amma* 'mother' నాన్న नान्न *nānna* 'father', తాత तात *tāta* 'grandfather' etc. is collective one, in the sense that it (the relationship) is also shared by others. For example, a house belongs not only to an individual but also to the other inmates, ie. the other members of the family. A person is the father not only to an individual but also to his other sons and daughters. In Telugu singular pronominal adjectives are not used to express possessive relationship with the nouns of collective possession. Only plural pronominal adjectives are used in singular sense also. Kinship terms other than భార్య भार्य *bhārya* 'wife', భర్త भर्त *bharta* 'husband', కొడుకు कोडुकु *koḍuku* 'son' and కూతురు कूतुरु *kūturu* 'daughter', and nouns like house, village, institutions such as school, college etc., fixed property etc., are the nouns of collective possession.

| | | | |
|---|---|---|---|
| మా ఇల్లు | मा इल्लु | *mā illu* | 'my/our house' |
| మీ స్కూలు | मी स्कूलु | *mī skūlu* | 'Your (sg. & pl.) school' |
| మా నాన్న | मा नान्न | *mā nānna* | 'my/our father' |
| వాళ్ల అమ్మ | वाळ्ळ अम्म | *vāḷla amma* | 'his/her/their mother' |

singular pronominal adjectives, however, are also used with the nouns of collective possession to express legal right and emotional attachment of an individual.

| | | | |
|---|---|---|---|
| నా ఇల్లు | ना इल्लु | *nā illu* | 'my house' (legal right) |
| నా దేశం | ना देशं | *nā dēśaM* | 'My country' (emotional attachment) |

**5.10.** ఎవరు ऐवरु *evaru* 'who' (1.3.,1.3.1) the interrogative human pronoun is both singular and plural.

| | | | |
|---|---|---|---|
| ఆయన ఎవరు? | आयन ऐवरु? | *āyana evaru?* | 'Who is he?' |
| వాళ్లు ఎవరు? | वाळ्ळु ऐवरु? | *vāḷḷu evaru?* | 'Who are they?' |

## 5.11. Telugu script-5

So far you have learnt all the primary and secondary symbols of the vowels and consonants in Telugu. In this lession, conjunct consonant and vowel combination is introduced. In a conjunct consonant + vowel combination the vowel is pronounced after the final consonant of the conjunct consonant.

*p-r-a* *l-l-i* *s-t-r-ī*

As you have already seen in 4.12. in writing a conjunct consonant symbol the primary symbol is used to write the initial consonant and the secondary symbol(s) of the subsequent consonant(s) is/are written beneath the initial consonant. Since only the primary symbols of the consonants can take the vowel symbols (the secondary are written with the initial consonant of the conjunct consonant though it (the vowel) is pronounced with the final consonant (of the conjunct consonant).

| PRONUNCIATION | SCRIPT | |
|---|---|---|
| *ḍri* | Primary symbol of *ḍ* + secondary symbol of *i* and secondary symbol of *r* below. | డ్రి |
| *kṭā* | pri-symbol of *k* + sec. symbol of *ā* and sec-symbol of *ṭ* below. | క్టా |
| *sva* | pri-symbol of *s* which contains an inherent *a* and secondary symbol of *v* below. | స్వ |
| *strī* | Primary symbol of *s* + secondary symbol of *ī* and secondary symbols of *t* and *r* below in that order. | స్త్రీ |
| *trya* | Primary symbol of *t* which contains an inherent *a* and secondary symbols of *r* and *y* below in that order. | త్ర్య |

From the above conjunct consonant symbols, it can be seen that;

(i) the vowel is written with the first consonant (though it is pronounced with the last consonant),

(ii) if *a* is the vowel the primary symbol of the initial consonant is enough since it has an inherent *a*, and

(iii) the secondary symbols of the subsequent consonants are written below the primary symbol of the initial consonant + vowel combination.

**5.11.1.** Recongnize and learn the following conjunct consonant + vowel combinations:

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| క్య | త్రి | స్వ | వ్య | న్మ | గ్ర | శ్రీ | ష్ట | హ్వో |
| ద్యా | ర్థి | స్కా | ట్టు | ల్లు | ప్ప | త్మ | క్ర | ద్య |
| ద్రో | మ్రొ | క్క | క్కు | క్త | స్కూ | ర్చీ | హ్రూ | స్నే |

**5.11.2.** There is an exception to what is said in writting the conjunct consonant + vowel combination.

*ppu* is written with the secondary symbol of the vowel *u* added to the secondary symbol of the second consonant, which is as follows:

ప్పు  పు + ప = ప్పు

**5.11.3.** Read the following

| | | | | |
|---|---|---|---|---|
| కుర్చీ | పిల్లి | కుక్క | స్కూలు | క్లాసు |
| పుస్తకం | నాన్నగారు | నెహ్రూ | ఇల్లు | స్నేహితుడు |
| విద్యార్థి | బల్ల | నమస్కారం | కూర్చోండి | చెప్పండి |
| తండ్రి | మాష్టరు | ఏమయ్యా! | నువ్వెవరివి? | ఇంగ్లీషు |
| ప్రిన్సిపాలు | వెంకట్రావు | శివయ్య | భార్య | పుస్సీ |
| సుబ్బారావు | ఎక్కడ | దగ్గర | లెక్కపెట్టు | ఎన్ని |
| తొమ్మిది | పన్నెండు | మొత్తం | పెట్టె | పక్కన |
| ఉన్నాయి | ఆంధ్రుడు | ఆంధ్రుణ్ణి | మనవణ్ణి | భారతీయుణ్ణి |
| ఇద్దరు | ముగ్గురు | వాళ్ళు | వీళ్ళు | చెప్పు |
| కన్నడం | శర్మ | నువ్వు | | |

**5.11.4.** ళ్ళ combination can also to be written as ళ్ల

వాళ్ళు or వాళ్లు  వీళ్ళు or వీళ్లు